## నీతి కథల ద్వారా మానవతా విలువలు

ప్రజాశక్తి - పెద్దాపురం

నీతి కథలు చదవడం, వినడం ద్వారా బాలల్లో మానవతా విలువలు పెంపొందుతాయని హెచ్‌ఎం రాళ్లపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో ఆయన విద్యార్థులకు నీతి కథలు చదవడం, నీతి కథలు చెప్పడంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతి కథలు, నీతి పద్యాలు నిరంతరాయంగా చదవటం, వాటిని ఇతరులకు చెప్పటం ద్వారా మానవతా విలువలపై అవగాహన పెరుగుతుందన్నారు. గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో బాలలకు ఇంగ్లీష్ లిజనింగ్, రీడింగ్ అంశాలలో మెలకువలపై అవగాహన కలిగించారు. సింగం బుల్లయ్య, వై రాజేష్, ఎం రామారావు, బి.అరవింద్, వెంకట్,మనోహర్, వీరబాబు పాల్గొన్నారు.

# ముంచుకొచ్చిన మృత్యువు

- గోదావరిలో 8మంది యువకులు గల్లంతు
- మృతులంతా 20 ఏళ్ల లోపు వారే..
- దివాన్ చెరువు రోడ్డు ప్రమాదంలో నలుగురు మృత్యువాత

ప్రజాశక్తి - అమలాపురం, ముమ్మిడివరం

**డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, తూర్పు గోదావరి జిల్లాల్లో సోమవారం జరిగిన రెండు వేర్వేరు ఘటనలతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విషాదం నెలకొంది. స్నానానికి వెళ్లి 8 మంది యువకులు గల్లంతు కావడంతో కోనసీమలో, రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందడంతో కొవ్వూరులో విషాదకర వాతావరణం నెలకొంది.**

ఘటనా ప్రాంతంలో స్థానికుల గాలింపు

కె.గంగవరం మండలం శేరుల్లంకలో శుభకార్యానికి వెళ్లిన యువకుల్లో 11 మంది స్నానం కోసం ముమ్మిడివరం మండలం కమిని లంకకు వెళ్లారు. అక్కడ గోదావరి నదిలో దిగారు. లోతు ఎక్కువగా ఉండటంతో 8 మంది గల్లంతయ్యారు. ముగ్గురు సురక్షితంగా బయటకు వచ్చారు. గల్లంతైన వారిలో కాకినాడకు చెందిన సబ్బిత క్రాంతికిరణ్(20), సబ్బిత పాల్అభిషేక్(18), తాతిపూడి నితిష్(18), ఎలుమర్తి సాయి(18), మండపేటకు చెందిన రోహిత్(18), శేరిలంకకు చెందిన ఎలిపే మహేష్(14), ఐ.పోలవరం మండలం ఎర్రగరువుకు చెందిన వడ్డి మహేష్(15), వడ్డి రాజేష్(13) ఉన్నారు. వీరిలో క్రాంతికిరణ్, పాల్ అభిషేక్‌లు అన్నదమ్ములు వీరు కాకినాడ ఆదిత్య కళాశాలలో ఇంటర్ చదవుతున్నారు. అలాగే ఎర్రగరువుకు చెందిన మహేష్, రాజేష్‌లు సోదరులు. వీరు గోడి గురుకుల హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నారు.

**కొనసాగుతున్న గాలింపు**

యువకుల గల్లంతు సమాచారన్ని అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి గజ ఈతగాలు, గ్రామస్తుల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి కావడంతో గాలింపు చర్యలకు ఇబ్బందులు తలెత్తాయి. గోదావరి మధ్యలో కావడంతో విద్యుత్ సదుపాయం కూడా లేకపోవడంతో చీకట్లు కమ్ముకున్నాయి. అయినప్పటికీ గ్రామస్తుల సహకారంతో గాలింపును ముమ్మరం చేశారు.

ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

**రోదనలతో నిండిపోయిన తీరం**

గోదారమ్మ సవ్వళ్లతో ఉల్లాసంగా ఉండే తీరం.. యువకుల కుటుంబ సభ్యుల రోదనలతో నిండిపోయాయి. ఘటనా విషయాన్ని తెలుసుకున్న యువకుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు కమిని లంకకు చేరుకున్నారు. కన్నకొడుకులను కోల్పోయిన వారు గుండెలవిసేలా రోదిస్తున్నారు. వారిని సముదాయించడం ఎవరితరమూ కావట్లేదు. వారి రోదనలతో అక్కడ విషాద వాతావరణం నెలకొంది.

**ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్బ్రాంతి**

గోదావరి నదిలో యువకులు గల్లంతుపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కోనసీమ జిల్లా కలెక్టర్‌తో ఆయన ఫోన్లో మాట్లాడారు. ఘటనా పూర్వాపరాలను తెలుసుకున్నారు. గల్లంతైన వారిని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గాలింపు చర్యల వివరాలను చంద్రబాబుకు కలెక్టర్ వివరించారు. అలాగే స్థానిక మంత్రి వాసంశెట్టి సుభాష్ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన బాధాకరమన్నారు. యువకుల కోసం విస్తతంగా గాలింపు చేపట్టి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. బాధితుల కుటుంబాలు ధైర్యంగా ఉండాలన్నారు.

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్‌పి**

ముమ్మిడివరం మండలం కమినీలంకలో యువకులు గల్లంతైన ప్రాంతాన్ని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, ఎస్‌పి బి.కృష్ణారావు పరిశీలించారు. గాలించి చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. గాలింపునకు అన్ని చర్యలూ తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. వారి వెంట అదనపు ఎస్‌పి ప్రసాద్, ఆర్‌డిఒలు డి.అఖిల, కె.మాధవి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

**యువకుల కుటుంబాలను ఆదుకోవాలి : సిపిఎం**

గోదావరిలో గల్లంతైన యువకుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వారికి అండగా నిలవాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరావు డిమాండ్ చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. గల్లంతైన యువకుల కోసం విస్తతంగా గాలింపు చేపట్టేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలన్నారు. గోదావరి పర్వాహక ప్రాంతాలు, సముద్ర తీర ప్రాంతాల్లో ఇటీవల కాలంలో చాలా మంది గల్లంతవుతున్నారని, ఇటువంటి ఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైనటువంటి చర్యలు తీసుకోవాలని కోరారు.

## కొవ్వూరు.. కన్నీరు

### రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

ప్రజాశక్తి - కొవ్వూరు, రాజానగరం, చాగల్లు

ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు

తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం దివాన్ చెరువు సమీపంలో గామన్ బ్రిడ్జి వద్ద జరిగిన ప్రమాదంతో కొవ్వూరులో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుల్లో ముగ్గురు కొవ్వూరు వాసులే కావడంతో స్థానికులను తీవ్రంగా కలిచివేసింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మరో కుటుంబంలో భార్య మృతి చెందగా భర్త తీవ్రగాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు.

కొవ్వూరు పట్టణానికి చెందిన ఉప్పులూరి వరప్రసాద్, శివలీలావతి దంపతుల ఏకైక కుమార్తె ఆరేళ్ల క్రితం మృతి చెందింది. దీంతో మనవరాలు యోగక్షేమాలు అమ్మమ్మ, తాతయ్యలే చూస్తున్నారు. ప్రస్తుతం వారి మనవరాలు కాకినాడలో ఇంజినీరింగ్ చదవుతుంది. సోమవారం మనవరాలు పుట్టిన రోజు కావడంతో ఆమెను చూసేందుకు ఇంటి పక్కనే ఉంటున్న లంకసాని సురేష్, అతని భార్య బిందు, వరప్రసాద్ వరప్రసాద్ అత్త ఇమ్మణ్ణి వీరవెంకటసత్యవతిలతో కలిసి కారులో బయలు దేరారు. మార్గం మధ్యలో ఫైట్ క్వారియర్స్ వద్ద ఆర్‌టిఎ అధికారులు వాహనాలు తనిఖీ చేస్తున్నారు. దీన్ని గుర్తించిన దివాన్‌చెరువు వైపు నుంచి వస్తున్నలారీ డ్రైవర్ డివైడర్ ఆవలివైపున ఉన్న ఖాళీస్థలంలో లారీని పార్క్ చేసేందుకు ఉపక్రమించాడు. ఇదే సమయంలో వరప్రసాద్ కుటుంబం ప్రయాణిస్తున్న కారు వేగంగా వచ్చి ఈ లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున ఉప్పులూరి వరప్రసాద్(60), అతని భార్య శివలీలావతి(57), సత్యవతి(75) అక్కడికక్కడే మృతి చెందారు. లంకసాని బిందు, సురేష్ దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని ఆసుపత్రికి తరలిస్తుంగా పరిస్థితి విషమించడంతో బిందు(34) మార్గం మధ్యలోనే మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన సురేష్ రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

**ఆరేళ్ల క్రితమే వివాహం..**

ఈ ప్రమాదంలో చాగల్లుకు చెందిన లకంసాని బిందుకు చాగల్లు మండలం దారవరం గ్రామానికి చెందిన సురేష్‌తో ఆరేళ్ల క్రితం వివాహమైంది. సురేష్ ప్రస్తుతం అవంతి ఫీడ్స్ ఫ్యాక్టరీలో గుమస్తాగా పనిచేస్తున్నాడు. దీంతో కొవ్వూరులో ఉప్పులూరు వరప్రసాద్ ఇంటి పక్కన అద్దెకు ఉంటున్నారు. ఈ రెండు కుటుంబాల మధ్య సాన్నిహిత్యం బాగా ఉంది. ఈ చనువుతోనే వరప్రసాద్ కుటుంబంతో కలిసి వారు కాకినాడకు బయలు దేరారు. సురేష్, బిందు ఆరేళ్లుగా ఎంతో అన్యోన్యంగా జీవిస్తున్నారు. ఈ ప్రమాదంలో బిందు మృత్యువాత పడటం అందర్నీ కలచివేసింది. ఆరేళ్లకే జీవిత భాగస్వామిని కోల్పోవడాన్ని సురేష్ తట్టుకోలేక పోతున్నాడు.

ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

## తాగునీటి సమస్యతో అవస్థలు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట బలుసులపేటలో రెండు రోజులుగా మున్సిపల్ కుళాయిల్లో తాగునీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు కనీస అవసరాలకూ నీరు అందక వేధింపులకు గురవుతున్నారు. ఈ సమస్యను స్థానిక కౌన్సిలర్ నేతల హరిబాబు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, పైప్‌లైన్ రిపేరు జరుగుతున్నందున తాత్కాలిక ఇబ్బంది ఉందని అధికారులు సమాధానమిచ్చినట్లు తెలిపారు. కానీ, రిపేరు జరుగుతున్న సమయంలో ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాల్సిన అవసరం ఉన్నా అధికారులు స్పందించకపోవడం బాధాకరమని హరిబాబు ఆరోపించారు. ప్రజలు ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల వద్దకు వెళ్లినా అధిక రుసుములు వసూలు చేస్తున్నారని, ఇది మరింత ఆందోళనకరంగా మారిందని, తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## యోగాంధ్రలో అందరూ భాగస్వామ్యం అవ్వాలి

ప్రజాశక్తి-కాకినాడ

యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిడి డి.నాగార్జున అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆదేశాల మేరకు జిల్లాలోని మీడియా ప్రతినిధులకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో యోగా శిక్షణా తరగతులు సోమవారం వివేకానంద పార్కులోని రెడ్ క్రాస్ యోగా కేంద్రంలో ఆయుష్ యోగా గురువు రమా పల్లవి నిర్వహించారు. వారం రోజులపాటు ప్రతిరోజూ కాకినాడ వివేకానంద పార్కులో ఉదయం 7:30 గంటల నుంచి 8:30 గంటల వరకూ మీడియా వారికి ప్రత్యేక యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పాత్రికేయులను ఆయన కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి రాహుల్ మీనా

## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-కాకినాడ

అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలకు అవకాశం ఉన్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జెసి రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బంగాళాఖాతంలో మే 27వ తేదీ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నందున దీని ప్రభావంతో కోస్తా జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర విపత్తుల యాజమాన్య సంస్థ తెలిపిందన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అల్పపీడన ప్రభావంతో 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే అవకాశం ఉందని, పలుచోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన దృష్ట్యా ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ జె.వెంకట్రావు, హౌసింగ్ పీడీ ఎన్‌వివి.సత్యనారాయణ, సిపిఒ త్రినాథ్, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీధర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### కార్టూ'నిజం'



వాహనాలతో నిరసన తెలుపుతున్న ఎండియు ఆపరేటర్లు

## ఎండియు ఆపరేటర్ల నిరసన

ప్రజాశక్తి - సామర్లకోట, తుని

రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేదీ నుండి రేషన్ వాహనాలను తొలగించనున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, సామర్లకోట మండల ఎండియు ఆపరేటర్లు సోమవారం సామర్లకోట స్టేషన్ సెంటర్ గడియారపు స్తంభం వద్ద రేషన్ వాహనాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎండియు ఆపరేటర్ల సంఘం మండల అధ్యక్షుడు దర్శిపాటి సత్యానందం మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తమ జీవనాధారాన్ని తీవ్రంగా దెబ్బతీసే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన రేషన్ వాహనాలు తమ కుటుంబాలను ఆదుకున్నాయని, ఇప్పుడు వాహనాలను రద్దు చేయడం వల్ల తాము మళ్లీ నిరుద్యోగులవుతున్నామని అన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని, రేషన్ వాహనాల కొనసాగింపుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

తుని పట్టణంలో ఎల్‌ఐసి ఆఫీస్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ జి.వెంకట సత్యప్రసాద్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, సతీష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సింహాచలం, రమణ, లోవరాజు, శ్రీనివాసరావు, సూర్య గోవిందరావు, నాగేంద్ర, స్వామి, రాజు పాల్గొన్నారు.


కళ్లకు గంతలతో నిరసన తెలుపుతున్న కార్మికులు

## కళ్లకు గంతలతో కార్మికుల నిరసన

ప్రజాశక్తి - పెద్దాపురం

సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 20వ రోజుకు చేరుకుంది. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో ఇంజనీరింగ్ కార్మికులు కళ్లకు గంతలు కట్టుకుని మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పెద్దాపురం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం అధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మున్సిపాలిటీలోని వివిధ విభాగాలలో పని చేస్తున్న తమకు వేతనాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. తమకు కనీస వేతన చట్టం అమలు చేయాలని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కోనాల వెంకటరమణ, ఆకుల రామకృష్ణ, బాసిన భద్ర రావు, బొమ్మన రవిచంద్ర కుమార్, జి.సతీష్, ఎస్‌కె.బషీర్, మలిపెద్ది భద్రరావు, ఎన్.సూర్యప్రకాశరావు, శివకోటి చిన ముసలయ్య, డి.నూకరాజు, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదం, మతోన్మాదం నశించాలి

ప్రజాశక్తి-కాకినాడ

ఏ మతమైనా, ఏ కులమైనా మనమంతా భారతీయులమే అంటూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ జిజిహెచ్ ఎదురుగా ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నుండి ఇంద్రపాలెం వంతెన ఎదురుగా ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు సమైక్యతా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కమిటీ సభ్యులు కె.సత్తిరాజు, దళిత ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు మాట్లాడారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతీయ విశిష్టత అని పేర్కొన్నారు. పెహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో దేశమంతా కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడిందన్నారు. కేంద్ర పాలకులు మనదేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టడం శోచనీయమన్నారు. బిజెపి మంత్రులు, నాయకులు సైనిక అధికారుల పట్ల మాట్లాడుతున్న తీరు చాలా అభ్యంతరకరంగా ఉందన్నారు. ప్రధానమంత్రి గాని, ప్రభుత్వ పెద్దలు గాని ఈ విషయంలో ఏమీ పట్టనట్టు వ్యవహరించడం సమంజసంగా లేదన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికులకు జోహార్లు అర్పిస్తున్నామన్నారు. ఏ మతమైనా, ఏ కులమైనా మనమంతా భారతీయులమే అనే స్పూర్తితో దేశ సమగ్రత, మతసామరస్యం కోసం ప్రతి ఒక్కరూ నిలబడాలని సిపిఎం కోరుతుందన్నారు. ఈ ర్యాలీలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యులు మలకా వెంకట రమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, మేడిశెట్టి వెంకటరమణ, చంద్రమళ్ల పద్మ, కె.వీరబాబు, సిహెచ్.విజయ్ కుమార్, జె.శేషు, ఎస్.వాసు, శ్రీకాంత్, దుర్గాప్రసాద్, రవి, భారతి, రాణి, పుష్ప, మంగతాయారు, కృష్ణవేణి, కుమారి, హుస్సేన్, వర్మ, అబ్బాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమైక్యతా ర్యాలీలో పాల్గొన్న నాయకులు

## అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం

ప్రజాశక్తి-కాకినాడ

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో సోమవారం కలెక్టరేట్ వివేకానంద హాలులో డిఆర్‌ఒ జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్‌వివి.సత్యనారాయణ, సిపిఒ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి జెసి ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, పెన్షన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు, రీ సర్వే, ఆక్రమణల తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్య వంటి అంశాలకు చెందిన మొత్తం 432 అర్జీలు అందాయి. జెసి మాట్లాడుతూ అర్జీదారుల అర్జీలు పరిష్కరించే టప్పుడు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ఎండార్స్‌మెంట్ చేయాలని ఆయన సూచించారు. అధికారులు పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ నిర్వహిస్తారని ఆయన తెలిపారు. అర్జీదారుడు సంతప్తి చెందని పక్షంలో మరల రీ ఓపెన్ చేస్తారని అలా ఎక్కువ దరఖాస్తులు రీ ఓపెన్ చేసిన శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

అర్జీలను స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా

## సమస్యలపై అధికారుల నిలదీత

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులను నిలదీశారు. సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు విడదాసరి రాజా, విజ్జపు రాజశేఖర్, ఆకుల కృష్ణ బాపూజీ, త్సలికి సత్యభాస్కరరావు, గోకేడ అప్పారావు, పప్పల దుర్గారావు మాట్లాడుతూ తమ వార్డుల పరిధిలోని, పట్టణ పరిధిలోని పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ టిడ్కో గృహ సముదాయాలు నిర్మించి ఏళ్ళు గడుస్తున్నా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అపార్ట్మెంట్లు ఇవ్వలేదన్నారు. ఈ కాలనీలో అనేక సమస్యలతో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారన్నారు. త్సలికి సత్య భాస్కరరావు, గోకేడ అప్పారావు మాట్లాడుతూ రూ.5 లక్షలతో నిర్మించిన మంచి నీటి బోరు 21 నెలలకే పూర్తిగా చెడిపోయినా అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయన్నారు, పప్పల దుర్గారావు మాట్లాడుతూ శతాబ్ధి పార్కు నిర్వహణ దారుణంగా ఉందన్నారు. విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ ప్రైవేటు గ్యాస్ కంపెనీ పైపులైన్ నిర్మాణానికి పట్టణమంతా గోతులు తీసి రహదారిని ఛిద్రం చేసినా ఆ సంస్థ నుండి నష్టపరిహారం వసూలు చేయకపోవడం వల్ల మున్సిపాలిటీ రూ.లక్షల ఆదాయం కోల్పోయిందన్నారు. పెద్దాపురం మెయిన్ రోడ్డులో శిథిల మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పడగొట్టి ఐదేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించకపోవడం వల్ల మున్సిపాలిటీ లక్షలాది రూపాయలు నష్టపోతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, డిఇ డి.ఎస్ ప్రకాశరావు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, సిహెచ్ ఫణి కుమార్, బి.ఆదినారాయణ, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలపై అధికారులను నిలదీస్తున్న సభ్యులు

వెంకటరత్నంకు నివాళులు అర్పిస్తున్న నాయకులు

## రఘుపతి వెంకటరత్నంకు ఘన నివాళి

ప్రజాశక్తి-కాకినాడ

ప్రముఖ సంఘసంస్కర్త, విద్యావేత్త రఘుపతి వెంకటరత్నం నాయుడు 86వ వర్థంతి సందర్భంగా ఆర్‌విఎన్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా క్రీడా మైదానం వద్ద గల వెంకటరత్నం నాయుడు విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్. గోవిందరాజులు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర వర్మ, దళజత ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు, పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు కెఎంఎంఆర్ ప్రసాద్ వెంకటరత్నం నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రఘుపతి వెంకటరత్నం నాయుడు మద్రాసు యూనివర్సిటీ తొలి తెలుగు వైస్‌ఛాన్సలర్‌గా చేసిన విద్యావేత్త అని, పిఆర్ కళాశాల ప్రిన్సిపల్‌గా తొలిసారిగా మహిళలకు ప్రవేశం కల్పించి చరిత్ర సృష్టించారని తెలిపారు. ఆంధ్రలో బ్రహ్మ సమాజ స్థాపకునిగా నిలిచి సమాజంలో దురాచారాలపై రాజీ లేని పోరాటం చేశారన్నారు. ఎందరో అనాథలను ఆదరించి, విద్యాబుద్ధులు నేర్పిన రఘుపతి వెంకటరత్నం నాయుడు ధన్యజీవి అని కొనియాడారు. వారి స్ఫూర్తితో కాకినాడ నగరంలో యుటిఎఫ్ టీచర్స్ హోమ్ కేంద్రంగా 2016లో ఆర్‌విఎన్ స్టడీ సర్కిల్ ఏర్పడిందన్నారు. సమకాలీన రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాలపై ప్రతి నెలా సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.రవి చక్రవర్తి, నాయకులు వివి.రమణ, కెఎన్.రాజు, వి.ఉమామహేశ్వరరావు, పి.మధుకుమార్, ఎం.అర్జునరావు, సుబ్రహ్మణ్యం, జెవివి ప్రధాన కార్యదర్శి జిఎస్.వర్మ, సిఐటియు నాయకులు మలకా వెంకట రమణ, మేడిశెట్టి వెంకట రమణ, ఈశ్వరరావు, జాన్, పలివెల వీరబాబు పాల్గొన్నారు.

## జ్యోతి కిరణ్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-కాకినాడ

త్రిత్వ జ్యోతి కిరణ్

కాకినాడ నగరానికి చెందిన టి.త్రిత్వ జ్యోతి కిరణ్‌కు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. ఆమె ప్రస్తుతం కాకినాడ ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ఎంఎస్ఎన్ పీజీ సెంటర్‌లో అసిస్టెంట్ ప్రొపెసర్‌గా పని చేస్తున్నారు. కంప్యూటర్ సైన్సు అండ్ ఇంజనీరింగ్, ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో డీప్ లెర్నింగ్ మోడల్స్‌పై ఆప్టిమైజేషన్ టైటిల్ అనే అంశంపై జ్యోతి ఈ డాక్టరేట్‌ను సాధించారు. ఇటీవల యూనివర్సిటీలో జరిగిన డాక్టరేట్ ప్రధానం కార్యక్రమంలో విసి డాక్టర్ దీపికా పఠక్, ప్రో విసి డాక్టర్ రాజీవ్ జి.విశ్వ కర్మ, రిజిస్ట్రార్ సందీప్ గుప్తా, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ సంతోష్ పవార్, గైడ్ సూపర్‌వైజర్ ప్రమోద్ పాండురంగ్ జాదవ్ ద్వారా ఆమె డాక్టరేట్‌ను అందుకున్నారు.

## మహానాడుకు తరలిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-గండేపల్లి

నేటి నుంచి మూడు రోజులు జరగబోయే మహానాడుకు టిడిపి మండల అధ్యక్షులు పోతుల మోహనరావు ఆధ్వర్యంలో సోమవారం భారీగా తరలి వెళ్లారు. మహానాడుకు వెళుతున్న బస్సును మోహన్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బొల్లంరెడ్డి రామకృష్ణ, పాలకుర్తి ఆదినారాయణ, వెంపాటి రాజు, పైల వెంకన్న, పోలిన సత్యనారాయణ, బోండా శ్రీనుబాబు వెళ్లారు.

# నేరాలు ఘోరాలు

## యువతి ఆత్మహత్య

**ప్రజాశక్తి - ఉప్పలగుప్తం**

మనస్తాపంతో యువతి చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్ఐ సిహెచ్.రాజేష్ కథనం ప్రకారం.. ఎస్.యానాం పెదపేటకు చెందిన అవివాహిత యువతి మట్టా సునీత(24) ఆదివారం సాయంత్రం ఇంటి పక్కన గల రేకుల షెడ్డులో చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆత్మహత్యకు పాల్పడిన చోట సూసైడ్ నోట్ రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన వివాహితుడైన పెట్టా మురళి సునీతను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు. దీంతో మనస్తాపానికి గురై తన కుమార్తె సునీత ఆత్మహత్యకు పాల్పడినట్టు సునీత తండ్రి నకులుడు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

## కుటుంబం ముసుగులో గంజాయి రవాణా

**ప్రజాశక్తి - జగ్గంపేట, కిర్లంపూడి**

కుటుంబం ముసుగులో గంజాయి రవాణా చేస్తున్న ముఠాను పోలీసులు గుట్టురట్టు చేశారు. పెద్దాపురం డిఎస్‌పి శ్రీహరిరాజు తెలిపిన వివరాలివి. ప్రయాణికుల ముసుగులో చిత్రకొండ నుంచి మహారాష్ట్రలోని షిరిడీ ప్రాంతానికి బొలెరో, మారుతి బ్రెజా కారుల్లో గంజాయిని రవాణా చేస్తుండగా కృష్ణవరం టోల్ గేట్ వద్ద పలువురిని పట్టుకున్నట్టు తెలిపారు.కారులో ప్రత్యేకంగా అరలను తయారు చేసి అనుమానం రాకుండా తరలిస్తున్న 75 ప్యాకెట్లలో ఉన్న 163.250 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. కారులో ఉన్న నలుగురు వ్యక్తులను, ఇద్దరు మహిళలను, ఒక బాలికను అరెస్ట్ చేసినట్టు తెలిపారు. రెండు కార్లను, రూ.40 వేలు విలువైన 8 సెల్ ఫోన్లు, రూ.880 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. గంజాయి విలువ రూ.8 లక్షల 16 వేలు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, ఎస్ఐలు రఘునాధరావు, సతీష్, సిబ్బంది ఉన్నారు.

## సారా స్వాధీనం : ఇద్దరు అరెస్టు

**ప్రజాశక్తి - పెద్దాపురం**

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సోమవారం నిర్వహించిన దాడుల్లో 16 లీటర్ల సారాతో ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సిఐ దుర్గార్జునరావు తెలిపారు. ఈ దాడుల్లో ఇద్దరిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు. సారా కేసులకు సంబంధించి తప్పించుకు తిరుగుతున్న ఆరుగురుని అరెస్టు చేసి సోమవారం కోర్టులో హాజరు పరచామన్నారు.

## చోరీ కేసులో నిందితుల అరెస్ట్

**ప్రజాశక్తి -కొవ్వూరు**

పట్టణంలోని ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ రాత్రి ఎస్‌సి కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి కెఎస్.జవహర్ ఇంట్లో చోరీ కేసును పోలీసులు చేదించారు. జంగారెడ్డిగూడెంకి చెందిన పోలవరపు నాగ దుర్గాప్రసాద్, వేగవరానికి చెందిన దుగ్గిరాల శివరామకృష్ణ, దొమ్మేరుకు చెందిన గుంటూరు నందీశ్వరుడు, శ్రీకాకుళం జిల్లా కొండ రాగోలు గ్రామానికి చెందిన మంతెన చైతన్య అనే నలుగురు నిందితులను అరెస్ట్ చేశామని సిఐ పి.విశ్వం తెలిపారు. ఏప్రిల్ 28వ తేదీ సాయంత్రం ఇంటికి తాళాలు వేసుకుని జవహర్ కుటుంబం తన స్వగ్రామ మైన తిరువూరు మండలం గానుగ పాడుకు వెళ్లారు. ఈనెల మూడో తేదీ సాయం త్రం 4:30 సమయంలో మొక్కలకి నీళ్ళు పోయడానికి వచ్చిన రాజు అనే వ్యక్తి ఇంటి వెనక తలుపులు తెరిచి ఉండడాన్ని గుర్తించారు. దీంతో జవహర్ కుమారుడు ఆశిష్ అమత్ లాల్ వారి ఇంటికి వచ్చి చూడగా, ఇంట్లో రూ.30 వేలు నగదు, రాడార్ వాచ్ -1, శాంసంగ్ టీవీ దొంగిలించుకుని పోయినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ జరపగా నలుగురు చోరీకి పాల్పడినట్లు గుర్తించామన్నారు. డిఎస్‌పి జి.దేవకుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేశారన్నారు. నిందితుల నుంచి నగదు, టీవీని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నిందితులు మరో దొంగతనాలు చేసినట్లుగా విచారణలో బయటపడిందన్నారు రెండు బైకులను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కేసును చేదించి నందుకు ఎస్‌సి అభినందించినట్లు సిఐ తెలిపారు.

# ఖరీఫ్ కష్టాలు తీరేనా

**ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి**

ఈసారి నైరుతి రుతు పవనాలు రాష్ట్రంలోకి ముందస్తుగానే ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే ప్రకటించింది. సాధారణ తేదీ కంటే 8 రోజుల ముందుగానే కేరళలోకి ప్రవేశించాయి. ఒకటి రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశించడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ఈ నెల 29 కల్లా ఉత్తరాంధ్రకు చేరనున్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సారైనా ఖరీఫ్ కష్టాలు తీరుతాయని ఆశగా ఏరువాకకు సిద్ధ పడుతున్నారు. వ్యవసాయ శాఖ ఇంకా ఖరీఫ్ ప్రణాళికను సిద్ధం చేసే పనిలోనే ఉంది. ఇప్పటికే ప్రణాళికను వేయాల్సి ఉండగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు రైతుల నుంచి వినిపిసవినిపిస్తున్నాయి.

**ఖరీఫ్‌లో ఎన్నో ఆశలు**

ముందస్తుగానే రాష్ట్రానికి నైరుతి రుతుపవనాలు రానుండడంతో ఖరీఫ్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో ప్రాజెక్టులు, చెరువులు నిండుకుంటే సాగుకి ఇబ్బందులు ఉండవు. గత ఖరీఫ్ కాలంలో అనేకమంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ రబీ సీజన్లో ఆశా జనకంగానే దిగుబడులు వచ్చినప్పటికీ ప్రభుత్వ నిబంధనల కారణంగా ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో రైతులు గిట్టుబాటు ధరను కోల్పోవాల్సి వస్తోంది. వివిధ రకాల నిబంధనల వల్ల 75 కిలోల బస్తాపై రూ.200 నుంచి రూ.400 వరకు నష్టపోతున్నారు. ఈ పరిస్థితి నేటికీ కొనసాగుతోంది. మరోవైపు అకాల వర్షాల వల్ల కళ్ళాల్లోనే ధాన్యం తడిసి ముద్దవడంతో మద్దతు ధర రాని పరిస్థితి ఏర్పడింది. దీంతో వేలాది మంది రైతులు అప్పులు చేసి పండించిన పంటలకు వడ్డీలకు కూడా సరిపోక అనేక ఇబ్బందులు పడుతున్నారు.

గత కాలపు సీజన్లలో నష్టాలను చవి చూసిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖను అందుకు తగినట్లుగా సన్నద్ధం చేయాల్సి ఉంది. ముందస్తుగానే రాష్ట్రానికి రుతుపవనాలు రానున్నాయని గత వారం రోజులుగా వాతావరణ శాఖ చెబుతోంది. దీంతో ఖరీఫ్ ప్రణాళిక ఇప్పటికే సిద్ధం చేయడంతో పాటు అందుకు అవసరమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాల్సి ఉంది. ప్రణాళికను సిద్ధం చేయడంలోనే అధికారులు వెనకబడి ఉండడం వల్ల ముందస్తు సాగుకి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో సాగు లక్ష్యాన్ని నిర్దేశించడంతోపాటు ఏయే పంటలు ఎంత విస్తీర్ణంలో సాగవుతాయనేది ఇప్పటికే వ్యవసాయ శాఖ వద్ద వివరాలు ఉన్నాయి. రాయితీపై ఎన్ని విత్తనాలను అందించాలి, ఎంత ఎరువులు అవసరం ఉంటుందనేది ఇప్పటికే ప్రాథమికంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఉన్నారు. కానీ రైతులను సన్నద్ధం చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఆ శాఖ త్వరితగతిన ఖరీఫ్ ప్రణాళికను రెడీ చేయాల్సి ఉంది.

గతేడాది జిల్లాలో 21 మండలాల్లో ఉన్న అన్ని ప్రాంతాలకు కాలువల ద్వారా ఖరీఫ్‌కు అవసరమైన నీరు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో ఉన్న సుమారు 2 లక్షల మంది రైతులు 3 లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేసే అవకాశం ఉంది. తూర్పు డెల్టాతో పాటు ఏలేరు, పంపా, తాండవ, పుష్కర ఎత్తిపోతల పథకాల క్రింద ఆయకట్టు, మెట్ట మండలాల్లో సైతం వరి సాగుకి సన్నద్ధం అవుతున్నారు. అనేక కాలవలు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. పూడిక తీత పనులు పూర్తిస్థాయిలో సాగకపోవడంతో సాగునీటికి ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉంది.

**ఖరీఫ్ ప్రణాళిక సిద్ధమవుతోంది**

ఈ ఏడాది ముందస్తుగానే రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకను ఉన్నాయని వాతావరణ శాఖ చెబుతున్న నేపథ్యంలో త్వరలోనే ఖరీఫ్ ప్రణాళికను విడుదల చేస్తాం. ఇప్పటికే ప్రాథమికంగా ప్రణాళికను సిద్ధం చేసి ఉన్నాం. రైతులకు అవసరమైన విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచుతాం. కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం.

**- ఎన్.విజయ్ కుమార్, వ్యవసాయశాఖ జెడి.**

## పిజిఆర్ఎస్‌కు 55 అర్జీలు

**ప్రజాశక్తి-పిఠాపురం**

పట్టణంలోని స్థానిక పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పాడా) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ఎస్ కార్యక్రమంలో పాడా ఎపిడి వసంత మాధవి ప్రజల నుంచి వివిధ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎపిడి వసంత మాధవి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 55 అర్జీలు అందాయన్నారు. ఇందులో రెవెన్యూ-6, మున్సిపాలిటీ-19, పిఆర్-4, డిఆర్‌డిఎ 8, ఇతరాలపై 18 వచ్చాయన్నారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం కమిషనర్ కనకారావు, తహశీల్దార్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

## ఆదిత్యలో సిబ్బంది శిక్షణ ముగింపు

**ప్రజాశక్తి-గండేపల్లి**

ఆదిత్య యూనివర్సిటీ కార్యాలయ సిబ్బందికి నిర్వహించిన స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిసినట్లు డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. వెలుగుతున్న దీపం మరిన్ని దీపాలను వెలిగించగలదు అన్నట్టు ఈ పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలంటే నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ విజ్ఞానం పెంపొందించుకోవడం అవసరం అని, అందుకే తమ ఆదిత్య యూనివర్సిటీలో ఉపాధ్యాలకు వెలనే సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. డాక్టర్ నీలిమ నేతత్వంలో అభిలాష్, రోజా శ్రావణి, సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డాక్టర్ ఎస్.రమాశ్రీ, డీన్ డాక్టర్ జి.రామకృష్ణ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ.వి.బి.శర్మ పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లతో తహశీల్దారు సమీక్ష

**ప్రజాశక్తి-రౌతులపూడి**

రేషన్ డీలర్లతో తహశీల్దారు నరేష్ సోమవారం సమావేశం నిర్వహించారు. వచ్చే నెల నుంచి షాపు వద్దనే నిత్యావసర వస్తువుల పంపిణీకి సంబంధించి పలు సూచనలు జారీ చేశారు. 60 ఏళ్ల పైబడిన వృద్ధులు వారి నివాసాలకు పంపిణీ చేయాలని వారి జాబితా ముందుగానే షాపుల వారీగా తెలియజేస్తామన్నారు. సివిల్ సప్లై అధికారి ప్రసాద్, ఆర్ఐ పట్నాయక్ తదితరులు ఉన్నారు.

## బాధితురాలికి ఎస్‌పి హామీ

**కాకినాడ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం వచ్చిన గైగోలపాడుకు చెందిన వృద్ధురాలు లక్ష్మీకాంతమణి ఆరోగ్య సమస్యల నేపథ్యంలో వాహనంలోనే ఉండిపోయారు. గమనించిన ఎస్‌పి జి.బిందు మాధవ్ ఆమె వాహనం వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరించి, సమస్యను అడిగి తెలుసుకున్నారు. బాధితురాలు ఫిర్యాదులో గత నెల 30న తనకు జరిగిన అన్యాయంపై వివరించారు. నిందితులపై వెంటనే చర్య తీసుకుని సమస్యను పరిష్కరిస్తామని ఎస్‌పి హామీ ఇచ్చారు.

## ఉద్యోగులకు యోగాపై శిక్షణ

**జగ్గంపేట :** మండలంలోని ఉద్యోగులకు సోమవారం యోగాపై శిక్షణ ఇచ్చారు. జూన్ 21 న యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఉద్యోగులు, పంచాయితీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు.

**బహిరంగ ప్రకటన**

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, తాపేశ్వరం గ్రామ కాపురస్తులు మేడిశెట్టి నీలకంఠేశ్వరరావు గారి కుమార్లు 1. మేడిశెట్టి శివస్వామి పవన్‌కుమార్, 2. మేడిశెట్టి నాగ శివ గణేష్ అను మేము ప్రమాణముప దాఖలు చేసుకున్న అఫిడవిట్ కమ్ ఇండెమినిటీ బాండు సంగతులు ఏమనగా,

డా॥ బి.ఆర్.ఎ.కోనసీమ జిల్లా, మండపేట మండలం, తాపేశ్వరం గ్రామం తాలూకు స్థిరాస్తికి సంబంధించిన క్రయ దస్తావేజుకు ద.నెం. 6769/2024రుకు గల **లింకు దస్తావేజు నెం. 477/2017రు** మిస్ అయినది. కర్రి సత్యవతి వగైరాలు పేర గల శెటిల్మెంటు దస్తావేజు అయివున్నది. సదరు ద.నెం.6769/2024రుకు లింకు దస్తావేజు అయివున్నది. సదరు, పైన వివరించబడిన లింకు దస్తావేజును పోగొట్టుకున్న విషయమును గురించి పోలీసు వారికి కంప్లెంట్ చేయడం కూడా జరిగినది. అలాగే ది. 27-05-2025వ సం॥రం తేదీన ప్రజాశక్తి న్యూస్ పేపర్ నందు దస్తావేజు పడిపోయినవని ప్రకటన కూడా యిచ్చియున్నాను. గనుక సదరు పై విషయములు అన్నియూ యదార్థములు అనియూ, సదరు విషయములు భవిష్యత్తులో అవాస్తవములని తెలియవచ్చిన యెడల మీరు నాపై జరిగించు చట్టపరమైన చర్యలకు మరియు ఐ.పి.సి. 199/200రు ప్రకారం నాపై మీరు తీసుకొని చర్యలకు నేను పూర్తి బాధ్యత వహించగలనని యిందుమూలముగా తెలియజేయుచున్నాను

**ఎన్.తాతారెడ్డి,** అడ్వకేట్/ నోటరీ
రామచంద్రాపురం రామచంద్రాపురం
ది.26-5-2025 సెల్: 98866 960337

## మంత్రిపై అసత్య ఆరోపణలు తగవు

**ప్రజాశక్తి-కాజులూరు**

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌పై వైసిపి రామచంద్రపురం ఇన్‌ఛార్జి పిల్లి సూర్య ప్రకాష్ అసత్య ఆరోపణలు తగవని రాష్ట్ర లోకేష్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు చంద్రు వీర్రాజు చౌదరి అన్నారు. సోమవారం గొల్లపాలెంలోని తన నివాసంలో టిడిపి నాయకులతో కలిసి ఆయన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ టిడిపిలో అభివృద్ధిని చూసి వైసిపి నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో అనేక అవకతవకలకు పాల్పడి అధికారులను జైలులో కూర్చోబెట్టే విధంగా చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధే ధ్యేయం పని చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చవ్వాకుల నారాయణమూర్తి, పేపకాయల నారాయణరావు, వీరబ్రహ్మం, వల్లు అర్జునరావు, మేడిశెట్టి సత్యనారాయణ, కోట తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి కల్పించాలి

**ప్రజాశక్తి - పెద్దాపురం**

అన్ని పరిశ్రమలలో 75 శాతం స్థానికులకే ఉపాధి కల్పించాలని జాతీయ న్యాయ పోరాట సమితి డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక మున్సిపల్ సెంటర్లో వేమగిరి ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు పలువురు మాట్లాడుతూ పరిశ్రమలలో కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలు కావడం లేదన్నారు, ముఖ్యంగా కార్మికులకు సంబంధించి పరిశ్రమలలో కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదన్నారు. ఈ సమావేశంలో సంకు దావీదు రాజు, ఆకుమర్తి సత్యానారాయణ, సిహెచ్ వెంకటేష్, ఎం రుద్రయ్య, టి సుబ్బారావు తదితరులు ప్రసంగించారు.

## కళాకారులను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

**ప్రజాశక్తి-కిర్లంపూడి**

సమాజంలో కళాకారులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని మాజీ మంత్రి, వైసిపి రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముద్రగడ గిరిబాబు అన్నారు. సోమవారం ఉత్తర కోస్తా జిల్లాల శ్రీఅన్నమయ్య కళాక్షేత్రం కమిటీ అధ్యక్షులు సానా నూకరాజు నాయుడుతోపాటు పలువురు పద్మనాభం, గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. దిడ్డి సునీత, రాంబాబు, దాట్ల రంగరాజు, పైలా అప్పలనాయుడు, దాసరి సూర్యానారాయణ రావు, అత్తి వెంకట సుబ్బారావు, సిద్ధ రామచంద్రరావు, బావిరిశెట్టి వెంకటేశ్వరరావు, కడారి శ్రీనివాసరావు, కప్పల సత్యనారాయణ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

**ప్రజాశక్తి-తాళ్లరేవు**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే అంకితభావంతో చదివి సమాజానికి ఉపయోగపడే విధంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని ప్రముఖ వైద్యులు చెక్క సింహాచలం అన్నారు. నీలపల్లిలో సిపిఎం మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన విద్యార్థుల అభినందన సభలో వైద్యులు చలం మాట్లాడారు. మంచి మార్కులు సాధించడమే కాకుండా మంచి నైపుణ్యాలు, లక్షణాలు మంచి వ్యక్తిత్వం కలిగి ఉండాలని అన్నారు. పదో తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన గంటా సాయి చరణ్, పోతుల సుశాంత్, సాబత్తుల లక్ష్య, కాకినాడకు చెందిన పలివెల దివ్యకు ఆయన ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోకా మధుబాబు, సిపిఎం జిల్లా నాయకులు కమిడి సత్య శ్రీనివాస్, మోర్తా రాజశేఖర్, చెక్కా రమణి,ఉపాధ్యాయులు చెక్కా త్రిమూర్తులు, చెక్కా తాతారావు, బి.నాగమణి, సీనియర్ జర్నలిస్టు పొనుగుమట్ల అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టర్ జగన్‌కు గోల్డ్ మెడల్

**ప్రజాశక్తి -కరప**

జగన్‌ను అభినందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

గొర్రిపూడి గ్రామానికి చెందిన మేడిశెట్టి జగన్ పవర్ లిఫ్టింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారని సానా సతీష్ ఫౌండేషన్ తలాటం హరీష్ పేర్కొన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల సంబంధించి 66 కిలోల కేటగిరీలో పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మేడిశెట్టి జగన్ పాల్గొని పవర్ లిఫ్టింగ్‌లో గోల్డ్ మెడల్, బెంచ్ ప్రెస్‌లో గోల్డ్ మెడల్, స్ట్రాంగ్ మాన్ విన్నర్ ఛాంపియన్‌షిప్ సాధించారు. సానా సతీష్ ఫౌండేషన్ తలాటం హరీష్ జగన్‌కు తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు అభినందించారు.

## ముద్రగడను కలిసిన వైసిపి నాయకులు

**ప్రజాశక్తి-కిర్లంపూడి**

మాజీ మంత్రి వైసిపి పొలిటికల్ పిఎసి సభ్యులు ముద్రగడ పద్మనాభం, తనయుడు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును పలువురు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముద్రగడ పద్మనాభం, తనయుడు గిరిబాబు మాట్లాడుతూ పార్టీలో పదవులు ముఖ్యం కాదని గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ చేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సూర్రెడ్డి సాయి, సర్పంచ్ రాపర్తి రామకృష్ణ, డిసిసిబి మాజీ డైరెక్టర్ పులి మధు, సుర్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పిఎం సూర్య ఘర్‌తో లబ్ధి

**ప్రజాశక్తి-కాజులూరు**

విద్యుత్ వినియోగదారులకు పిఎం సూర్యఘర్ పథకం ఎంతగానో లాభిస్తుందని ఆర్యవటం విద్యుత్తు శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వీర్రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిడిఒ రాంబాబు అధ్యక్షతన సూర్య ఘర్ పథకంపై యానిమేటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ ఎఇ వీర్రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ వినియోగించడంలో ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా సూర్య ఘర్ పథకం ప్రారంభించిందన్నారు. విద్యుత్ వినియోగదారులు వారి వినియోగంను బట్టి మూడు కేటగిరీల్లో సబ్సిడీపై అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం సురేష్ యానిమేటర్లు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

**ప్రజాశక్తి-జగ్గంపేట**

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద సోమవారం అన్న క్యాంటీన్‌ను నిర్వహించి పేదలకు అన్నదానం చేశారు. జగ్గంపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మారిశెట్టి రాధాకృష్ణ మనవడు రేయాన్స్ షణ్ముఖ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా రాధ అన్నా క్యాంటీన్‌కు సాయం అందించారు. ఈ క్యాంటీన్‌ను పార్టీ మండల అధ్యక్షుడు మారిశెట్టి భద్రం ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జీను మణిబాబు, పడాల రాజా, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మారిశెట్టి పృథ్వి, బద్ది సురేష్, కింగం రామకృష్ణ, మారిశెట్టి గణేశ్వరరావు, మారిశెట్టి గంగ పాల్గొన్నారు.

## వైసిపి బలోపేతానికి కృషి

**ప్రజాశక్తి-పిఠాపురం**

వైసిపి నాయకులు, వివిధ పదవుల్లో ఉన్నవారు ఐక్యంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వంగా గీత అన్నారు. వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కారె శ్రీనివాస్ స్థానిక పార్టీ కార్యాలయంలో వంగా గీతను మర్యాద పూర్వకంగా కలిసి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని, పార్టీ బలోపేతానికి అందరూ కష్టపడి పని చేయాలన్నారు.

**దస్తావేజులు పోయినవి**

గండేపల్లి మండలం, సుబ్బయమ్మపేట గ్రామానికి చెందిన పొలము దస్తావేజులు పోయినవి. సర్వే నెంబర్ 196/2, భూమి విస్తీర్ణం ఎకరం 33 సెంట్లు, **దస్తావేజులు నెంబర్ 2263/1983,** సంబంధించిన గొల్లవిల్లి తాతారావు, S/o. అచ్చారావు చెందిన భూమికి సంబంధించిన డాక్యుమెంట్లను తీసుకుని గండేపల్లి తహశీల్దార్ కార్యాలయానికి ది. 15-5-2025వ తేదీన మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఇప్పటివరకు వెతికినప్పటికీ దొరకలేదు. ఇవి దొరికినవారు క్రింది అడ్రస్‌కు సమాచారం ఇవ్వగలరు.

**గొల్లవిల్లి రామకృష్ణ**
సుబ్బయమ్మపేట గ్రామం, గండేపల్లి మండలం
సెల్: 9441906742

**మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S. 28/2008**

Between:
లంక రాంబాబు -వాది
AND
కొరుప్రోలు నాగరాజు (died) వగైరా -ప్రతివాదులు

వాది దాఖలు చేసిన పేపరు ప్రకటన

దావా సమన్లు:

D-10: మేడిశెట్టి రమణమ్మ, W/o. అప్పారావు, వయస్సు 44 సం॥లు, గృహిణి, దొండపూడి, గోపాలపురం మండలం, ప॥గో॥జిల్లా.

D-11: నవుదు నాగలక్ష్మి, W/o. నూకరాజు, వయస్సు 37 సం॥లు, గృహిణి, జంగారెడ్డిగూడెం, ప॥గో॥జిల్లా.

D-12: సబ్బారపు ఏసమ్మ, W/o. వాసు, వయస్సు 36 సం॥లు, గృహిణి, పట్టిసీమ, ప॥గో॥జిల్లా.

D-13: మేడిశెట్టి రజని, W/o. వెంకన్న, వయస్సు 32 సం॥లు, గృహిణి, దొండపూడి, గోపాలపురం మండలం, ప॥గో॥జిల్లా.

D-14: కైసర్ల వీరబాబు, W/o. సాంబమూర్తి, వయస్సు 45 సం॥లు, వ్యవసాయం, జంగారెడ్డిగూడెం, ప॥గో॥జిల్లా.

D-15: కైసర్ల చిన్న, S/o. సాంబమూర్తి, వయస్సు 39 సం॥లు, వ్యవసాయం, జంగారెడ్డిగూడెం, ప॥గో॥జిల్లా.

పై నెంబరు దావాలో మీకు దావా సమన్లు ఎన్నిసార్లు పంపినా మీరు తీసుకోనందున మీకు దావా సమన్లు నిమిత్తం మీరు పై కోర్టు వారి ఎదుట హాజరు అగు నిమిత్తం ది. 18-6-2025వ తేదీకి వాయిదా వేసినారు. కావున మీకు ప్లెయింటు పరిహారములపై ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల **ది. 18-6-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియపరచుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించడమగును.

వాది తరపు న్యాయవాదులు
**సాదే నరసింహారావు**
**బొగ్గవరపు సత్యన్నారాయణమూర్తి**
పెద్దాపురం పెద్దాపురం
ది.25-5-2025 సెల్: 9885084194

**పాస్‌పోర్ట్ పడిపోయినది**

అమలాపురం మండలం, పేరూరు గ్రామానికి చెందిన **ఇండుగుల సత్య నాగేంద్ర అశోక్** S/o. వెంకట రామకృష్ణ కు చెందిన **M 4448111** నెంబరు కల పాస్‌పోర్ట్ పడిపోయినది. జిరాక్స్ నిమిత్తము 18 మే 2025న పేరూరు, కొంకాపల్లిలోని మా ఇంటి నుండి అమలాపురం వచ్చుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికినవారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్:
**ఇండుగుల సత్య నాగేంద్ర అశోక్,**
S/o. వెంకట రామకృష్ణ, పేరూరు, కొంకాపల్లి,
అమలాపురం మండలం- 533201
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్: 9154186777

**పబ్లిక్ నోటీస్**

నా క్లయింటును ప॥గో॥జిల్లా, పాలకోడేరు మండలం, గొల్లలకోడేరు గ్రామ కాపురస్తులు శ్రీ ముదుండి బంగార్రాజు గారి భార్య: ముదుండి పద్మావతి గారు మాకు ఇచ్చిన సంజాయిషి ప్రకారం యావన్మందికి తెలియచేయునది.

మా క్లయింటు ముదుండి పద్మావతి దేవి గారి తల్లి గారైన అల్లూరి వెంకట సుబ్బరాజు గారి భార్య అల్లూరి అనసూయదేవి గారి మరణానంతరము మా క్లయింటు తల్లి గారు వ్రాసిన వీలునామా ప్రకారము ది. 27-01-2025 నుండి మా క్లయింటుకు చెందిన ఆస్తులపై మా క్లయింటు ముదుండి పద్మావతి దేవి గారికి చెందిన ఆస్తులపై ఇతరులు ఎవ్వరికీ ఎట్టి అధికారం లేదనినూ సదరు ఆస్తులకు ఎవరైన తనకాలు, కౌలు, అగ్రిమెంట్‌లు, మరియు అమ్మకములు చేసిన అట్టివి చెల్లవని ఈ నోటీసు ద్వారా తెలియచేయుచున్నాము. ఈ నోటీసులో ఆస్తులను ఎవరైనా అగ్రిమెంట్స్, లీజు, తనకా, అమ్మకము, కొనుగోళ్ళు చేసిన ఎడల అట్టివారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోబడును. అని ఈ నోటీసు ద్వారా తెలియచేయుచున్నాము.

**ఆస్తుల వివరములు:-**

1. A.K.S జిల్లా, రాజోలు మండలం, శివకోడు గ్రామంలోని R.S. No: 726 యా.2.06 సెంట్లు A.K.S జిల్లా, రాజోలు మండలం, చింతలపల్లి గ్రామంలోని, R.S. No: 141/1 యా.2.38 సెంట్లు R.S. No: 142 యా.0.41 1/3 సెంట్లు, R.S. No: 71/18, 16 యా.0.32 సెంట్లు కొబ్బరితోట మరియు R.S. No: 141/G, యా.1.90 సెంట్లు మరియు

2. ప॥గో॥జిల్లా, గణపవరం మండలం, కేశవరం గ్రామంలోని D.No: 1-57/1, RCC భవనం మరియు దానికి చెందిన 1408 చ.గ స్థలమును, R.S. No: 185/7 యా.0.66 సెంట్లు R.S. No: 185/8 యా.0.47 సెంట్లు, R.S. No: 185/10, యా.0.06 సెంట్లు, R.S. No: 184/1 యా.1.10 సెంట్లు, R.S. No: 184/2 యా.0.96 సెంట్లు, R.S. No: 184/3 యా.0.20 సెంట్లు, R.S. No: 184/6 యా.0.77 సెంట్లు, R.S. No: 184/7 యా.0.40 సెంట్లు, మరియు

3. ప॥గో॥జిల్లా, గణపవరం మండలం, కేశవరం గ్రామంలోని SBI Branch A/c 11557324941, CIF No: 81276280320 అల్లూరి అనసూయ దేవి గారికి చెందిన నగదును మరియు MRF కంపెనీ వారి ప్రాథమికంగా కేటాయించిన షేర్లు 487 మరియు పోస్టల్ డిపాజిట్లు మా క్లయింటుకు మాత్రమే చెందుతాయని ఇతరులు ఎవ్వరికీ ఏవిధమైన హక్కులు లేవని ఈ నోటీస్ ద్వారా తెలియచేయుచున్నాము.

**గూడూరి సాంబమూర్తి**
సెల్: 99487 54306
**గరికిముక్కు సుబ్బయ్య**
సెల్: 99595 58600
అడ్వకేట్స్, భీమవరం

## విద్యార్థులకు నగదు పురస్కారాలు

**ప్రజాశక్తి-యు.కొత్తపల్లి**

ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు గోర్ల వెంకట్రావు మంగయ్యమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దిరాజు దంపతులు నగదు అందజేశారు. సోమవారం పాత ఇసుకపల్లి పంచాయతీ కార్యాలయంలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు, ఉద్యోగ విరమణ చేసిన హెచ్‌ఎంలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పెద్దిరాజు మాట్లాడుతూ ఇటీవల విడుదలైన పదో తరగతిలో ప్రతిభను కనబరిచిన లలిత వెంకట సాయి, లావేటి గౌతమిలకు ఒక్కొక్కరికీ రూ.వెయ్యి నగదు అందించారు. ఏడో తరగతిలో ప్రతిభ కనబరిచిన చందక సాయి కృష్ణకు రూ.500 ఇవ్వగా మరో 20 మంది విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించి విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం విశ్రాంత హెచ్‌ఎం అమ్ము వెంకట జోగయ్య శాస్త్రి గ్రామ పెద్దల మధ్య ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు టి.సుబ్బారావు, కెవిఎస్ఎన్.ప్రసాద్, వై.వెంకటరెడ్డి, రాజు, అప్పారావు, సుబ్బిరెడ్డి పాల్గొన్నారు

## కార్మికుల సమ్మెకు ముప్పన మద్దతు

**ప్రజాశక్తి - పెద్దాపురం**

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని 20 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆప్కో జిల్లా మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు మద్దతు తెలిపారు. సమ్మె శిబిరంలో ఆదివారం ఆయన ఇంజినీరింగ్ కార్మికులను కలిసి తన మద్దతు ప్రకటించారు. ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాల పెంచాలని విజ్ఞప్తి చేశారు. సుంకర నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొనసాగిన బాస్కెట్ బాల్ సమ్మర్ క్యాంప్

**ప్రజాశక్తి - సామర్లకోట**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో గుడ్ ఫ్రెండ్స్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ సోమవారం 26వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ విప్పర్తి కొండలరావు మాట్లాడారు. క్యాంపులో సుమారు 80 మంది బాలబాలికలు పాల్గొని బాస్కెట్ బాల్ క్రీడలో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. సీనియర్ కోచ్‌లు చెక్కా నరేష్, కోటి తాడి కల్యాణ్ ఆధ్వర్యంలో శిక్షణ కొనసాగుతుండగా, ఈ క్రీడ శారీరక దఢత్వంతో పాటు మేధస్సును కూడా పదును పెడుతోందని ఆయన చెప్పారు. పిల్లలు సెలవుల్లో టివిలు, సెల్‌ఫోన్లకు బానిసలు కాకుండా, ఆరోగ్యంగా ఉండేందుకు ఈ క్యాంప్ పయోగపడుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం క్యాంపులో పాల్గొనే విద్యార్థులకు అరటిపండు, గుడ్డు, మజ్జిగ వంటి పోషకాహారాన్ని ఫ్రెండ్స్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అందజేస్తోంది.

**CHANGE OF NAME**

I, GOGINA SRINIVASA RAO, S/o Late Venkata Ratnam and Residing at D.No.2-76/1, Samisragudem Village, Nidadavole Mandal, E.G.Dist., I have Changed my name from **GOGINA SRINIVAS (OLD NAME)** to **GOGINA SRINIVASA RAO (NEW NAME).** Henceforth I am being called as **GOGINA SRINIVASA RAO** for all purposes.

**మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజను) వారి కోర్టులో**
**F.D.I.A. 2/2024**
**O.S. 320/2021**

Between:
పిటిషనరు (వాది): సలాది లక్ష్మి
AND
రెస్పాండెంటు (ప్రతివాది):
షేక్ కరీముల్లా

To:
షేక్ కరీముల్లా, S/o. ఖాదర్, టైలరింగ్ & ఫ్యాన్సీ స్టోర్స్, డోర్ నెం. 7-206, మలకపల్లి, తాళ్లపూడి (మండలం)

పై నెంబరు దావాలో ది. 07-2-2023వ తేదీన పాస్ కాబడిన ప్రిలిమినరీ డిక్రీను బట్టి ఫైనలు డిక్రీ పాస్ చేయించమని కోరుచూ పిటిషనరు (వాది) మీపయి పై నెంబరున ఫైనలు డిక్రీ పిటీషను దాఖలు చేసినందున అందుపయి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల మీరు **ది. 20-6-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించడమగునని యిందు మూలముగా మీకు తెలియచేయడమైనది.

**వల్లభనేని వెంకట సుబ్బారావు**
పిటిషనరు తరపు అడ్వకేటు
కొవ్వూరు, సెల్:9440344152




**పాస్‌పోర్టు పోయినది**

కాకినాడ జిల్లా, కిర్లంపూడి మండలం, ముక్కోలు గ్రామానికి చెందిన దొడ్డా రాజా, వయస్సు 33 సం॥లు, తండ్రి: దొడ్డా ప్రసాద్, ముక్కోలు గ్రామం నుండి కిర్లంపూడి బస్సులో బయలుదేరి వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినది. నా యొక్క పాస్‌పోర్టు నెంబరు **R 9324910.** ఈ నెంబరు గల పాస్‌పోర్టు ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

నా అడ్రసు:
**దొడ్డా రాజా**
తండ్రి: ప్రసాద్, ముక్కోలు గ్రామం
కిర్లంపూడి మండలం, కాకినాడ జిల్లా
సెల్: 8179722759

**ఒరిజినల్ లింక్ దస్తావేజు పోయినది**

నా క్లయింటు **పచ్చిపాల సుందరరాజు,** S/o. మర్రియ్య, డో.నెం. 11-4-1, కొత్త బ్రిడ్జిపేట, కొవ్వూరు, పశ్చిమగోదావరి జిల్లా (ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా) ఇచ్చిన సంజాయిషీ ప్రకారం, నా క్లయింటు యొక్క **ఒరిజినల్ లింక్ దస్తావేజు అనగా క్రయ దస్తావేజు నెం. 1265/2005, Dt. 27-4-2005,** కొవ్వూరు సబ్ రిజిస్ట్రర్ వారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ లింక్ దస్తావేజు **ది. 09-3-2025వ** తేదీన రాజమండ్రి ప్రకాష్‌నగర్ రౌండ్ పార్కు వద్ద జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా పడిపోయినది. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము.

**బి.ప్రభాకరరావు,** అడ్వకేట్
డో.నెం. 44-77-17/1, అన్నపూర్ణమ్మపేట
రాజమండ్రి, సెల్: 9440916878